క్లుప్తంగా

భూమిపూజ



గీసుకొండ : గ్రేటర్ పరిధిలోని 16వ డివిజన్ ధర్మారం రైల్వేగేట్ కూడలి వద్ద కుమ్మరి సంఘం జిల్లా, శాలివాహన ధర్మారం కమిటీల ఆధ్వర్యంలో శ్రీశ్రీ ఆతుకూరి మెల్లమాంబ (కుమ్మరి) విగ్రహ ఏర్పాటుకు బుధవారం భూమిపూజ చేశారు. స్థానిక కార్పొరేటర్ సుంకరి మనిషాశివకుమార్, మార్కెట్ డైరెక్టర్ గోలి రాజయ్య, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు రుద్రారపు కుమారస్వామి, పెద్దరాజు, గౌరయ్య, రాజయ్య, చిన్నరాజు, శ్రీనివాస్, చంద్రశేఖర్, ధర్మేందర్, సురేశ్, కుమార్, శ్రీను, గణపతి పాల్గొన్నారు.

మగ్గం వర్క్ శిక్షణ ప్రారంభం



నర్సంపేట రూరల్ : మగ్గం, హ్యాండ్ ఎంబ్రాయిడరీ వర్క్ శిక్షణను మహిళలు వినియోగించుకోవాలని 4వార్డు కౌన్సిలర్ శీలం రాంబాబు అన్నారు. నర్సంపేట పట్టణంలోని సర్వాపురం గ్రామంలో స్థానిక మహిళలకు ఎఫ్ఎంఎం, వరంగల్ సాంఘిక సేవా సంస్థ సహకారంతో శ్రీధరణి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మగ్గం, హ్యాండ్ ఎంబ్రాయిడరీ వర్క్ శిక్షణ కేంద్రాన్ని రాంబాబు ప్రారంభించారు. అనంతరం శిక్షణకు హాజరైన మహిళలకు మగ్గం శిక్షణ పరికరాలను అందించారు. కార్యక్రమంలో బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్, మూషిక రాజ్యలక్ష్మీ, కోట డేవిడ్, ఎస్కే ఖాజాబీ, ఈదునూరి రమేష్, లక్ష్మి, ఆర్పీలు మాసు సునీత, ఇళ్లందుల స్రవంతి పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

ఖానాపురం : క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సీఆర్పీల రాష్ట్ర దశాబ్ది మహాసభను విజయవంతం చేయాలని అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీధర్, రమేష్ బుధవారం ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం ఉదయం 11గంటలకు హాజరుకావాలన్నారు. ప్రతీ సీఆర్పీ హాజరై ఐక్యత చాటుకోవాలని సూచించారు.

షూస్ పంపిణీ

గీసుకొండ : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు మరియపురం సర్పంచ్, నిర్మలా చారిటబుల్ ట్రస్టు చైర్మన్ అల్లం బాలిరెడ్డి సొంత ఖర్చుతో షూస్, సాక్సులను అందించారు. కాగా బుధవారం వాటిని ఉపాధ్యాయులు విద్యార్థులకు పంపిణీ చేశారు. గణతంత్ర దినోత్సం నాటికి విద్యార్థులకు బూట్లు అందించడానికి రూ. 50 వేలు విరాళంగా ఇస్తానని ఇటీవల బాలిరెడ్డి ప్రకటించారు.

ఎంపీడీఓగా భారతి

చెన్నారావుపేట : చెన్నారావుపేట ఎంపీడీఓగా భారతి బుధవారం బాధ్యతలు చేపట్టారు. సిరిసిల్ల జిల్లా వీరునపల్లి మండల ఎంపీడీఓ విధులు నిర్వహించిన ఆమె చెన్నారావుపేటకు బదిలీపై వచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం ఎంపీఓ కూచన ప్రకాష్, సూపరింటెండెంట్ దయాకర్, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే పెద్ది



నర్సంపేట : రాష్ట్రాభివృద్ధి కోసం తనవంతు ప్రయత్నంలో భాగంగా సౌత్ ఈస్ట్ ఏషియా 'దావోస్' పర్యటన అనంతరం రూ.20వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు అంగీకరించిన పలు కంపెనీలను హైదరాబాద్‌కు స్వాగతించిన సందర్భంగా మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌ను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్,మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి,సీనియర్ నాయకుడు బీరం సంజీవరెడ్డి, జిల్లా నాయకులు రాయిడి రవీందర్‌రెడ్డి, నల్ల మనోహర్‌రెడ్డి, దుష్యంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'కంటివెలుగు'

ఖానాపురం : మండలంలోని ధర్మరావుపేట, ఖానాపురం గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమం బుధవారం కొనసాగింది. ఖానాపురం గ్రామ పంచాయతీలో, ధర్మరావుపేట రైతువేదిక భవనంలో కంటి వెలుగు శిబిరాలు పీహెచ్‌సీ వైద్యులు భూపేష్, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా రెండు గ్రామాల పరిధిలో ఇప్పటి వరకు 1,217 మంది పరీక్షలు చేయించుకోగా 447 మందికి రీడింగ్ అద్దాలను అందించారు. కాగా శిబిరాల్లో పలువురికి శస్త్ర చికిత్సలు అవసరం ఉంటుండటంతో ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టత లేకపోవడంతో వెనుదిరుగుతున్నారు.

'ఆకేరు' అడుగంటుతోంది



మట్టి తవ్వుతున్న పొక్లెయిన్



మట్టిని ఫిల్టర్ చేస్తున్న ఇసుక రవాణాదారులు

- జోరుగా ఇసుక అక్రమ రవాణా
- ప్రభుత్వ, ప్రైవేట్ భూముల్లో తవ్వకాలు
- పట్టించుకోని ఆయా శాఖల అధికారులు

వర్ధన్నపేట : అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. మట్టిని తవ్వి ఫిల్టర్ చేసి అనంతరం ఇసుకను అక్రమంగా జిల్లా కేంద్రాలకు తరలిస్తున్నారు. దీంతో ఆకేరు వాగు అడుగంటి పోతోంది. వాగులో ఇసుక లేకుండా కేవలం మొరం దిబ్బలు మాత్రమే వెలుస్తున్నాయి. వర్షాకాలంలో ఆకేరు వాగు ప్రవహించినపుడు కొంత మేర ఇసుక మేటలు వేస్తుంది. వాగు పరివాహక ప్రాంతంలో భూమి అడుగులో ఇసుక మేటలను సైతం తోడేశారు. ఇక మిగిలింది.. భూమిలో మట్టిని తీసి ఇసుక ఫిల్టర్ చేసి తరలించడమే.

విచ్చలవిడిగా ప్రైవేట్, ప్రభుత్వ భూముల్లో..

ప్రైవేట్ భూముల్లో మట్టి తవ్వకాలు చేపట్టి అనంతరం ఫిల్టర్ చేసి ఇసుకను తీసి అక్రమంగా రవాణా చేస్తున్నారు. ప్రైవేట్ భూములు అయినా మైనింగ్ శాఖ అనుమతి లేనిదే మట్టిని తవ్వడం ఫిల్టర్ చేయడం చట్టరీత్యా నేరం.. అయినా ఇసుకాసురులు నిబంధనలు తుంగల్లో తొక్కి ఏకంగా భారీ యంత్రాలతో మట్టిని తవ్వుతూ ట్రాక్టర్లలో లోడు చేస్తూ ఫిల్టర్ చేసి అక్రమంగా తరలిస్తున్నారు. ఇందుకు ప్రైవేట్ భూములే కాకుండా ప్రభుత్వ భూముల్లో సైతం ఇసుకను తోడేస్తున్నారు. ఆకేరు పరివాహక ప్రాంతంలోని వర్ధన్నపేట, ఇల్లంద, ల్యాబర్తి, కొత్తపల్లి గ్రామాల శివార్లలో లెక్క లేని రీతిలో తవ్వకాలు జరిపి భూములను పనికిరాకుండా చేస్తున్నారు.

తూతూమంత్రంగా దాడులు.. కేసుల నమోదు

ఇసుక అక్రమ రవాణా, తవ్వడం, ఫిల్టర్ చేయడం పట్ల మైనింగ్, రెవెన్యూ, పోలీస్, విద్యుత్ శాఖల అధికారులు నామమాత్రంగా కేసులు నమోదుతో వారికి సహకరిస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. కేవలం ఉన్నతాధికారుల ఒత్తిడి వల్ల లేదా అధికారులు టార్గెట్ కోసం మాత్రమే నామమాత్రపు కేసులు నమోదు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. గతంలో మైనింగ్ శాఖ అధికారులు ఆకస్మిక దాడులు చేసి ఇసుక లోడు ఉన్న ట్రాక్టర్లు కాకుండా ఖాళీ ట్రాక్టర్లపై కంటితుడుపు కేసులు నమోదు చేశారన్న విమర్శలున్నాయి. ఖాళీ ట్రాక్టర్లపై కేసు నమోదు చేస్తే కేసు నిలవదని కేవలం జరిమానా చెల్లిస్తే సరిపోతుందని ఇసుక అక్రమ రవాణాదారులే చెబుతున్నారు.

వ్యవసాయానికి పనికి రాకుండా భూములు

ఆకేరు వాగు పరివాహక ప్రాంతంలో భూములు వ్యవసాయానికి అనువుగా ఉండగా ఆ భూములు నేడు పెద్దగా గుంతలు తవ్వి ఉండడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూమిలో 10 నుంచి 20 అడగుల మేర యంత్రాలతో తవ్వకాలు చేస్తుండడంతో ఆ ప్రాంతం అంతా ప్రమాదకరంగా మారింది. ఇప్పటికైనా మట్టితో ఇసుక తీసే ఫిల్టర్ విధానాన్ని అరికట్టడంతో పాటు ఆకేరు వాగులో వరద వచ్చినపుడు వచ్చే ఇసుక మేటలను సైతం రక్షించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

అక్రమ రవాణాను నియంత్రించాలి



ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి. వాగులో ఇసుక తవ్వకాల వల్ల భూగర్భజలాలు అడుగంటే ప్రమాదం ఉంది. దీంతో పంట భూములు బీడు భూములుగా మారుతాయి. అధికారులు చర్యలు తీసుకుని ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి.

- రాజు, డీసీ తండా, వర్ధన్నపేట

గుంతలు ఏర్పడుతున్నాయి



భారీ యంత్రాలతో మట్టి తీయడం వల్ల పెద్ద పెద్ద గుంతలు ఏర్పడుతున్నాయి. దీంతో ప్రమాదాలు సైతం జరిగే అవకాశం ఉంది. మట్టి నుంచి ఇసుకను ఫిల్టర్ చేయడం వల్ల ఆ ఇసుకతో నిర్మించే భవనాలు సైతం పటిష్టంగా ఉండవు.

- ఈరెల్లి శ్రీనివాస్

అభివృద్ధిలో రాజీ పడేది లేదు

- ఎమ్మెల్యే అరూరి రమేష్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరూరి రమేష్

వర్ధన్నపేట : గ్రామాల అభివృద్ధిలో రాజీపడే ప్రసక్తే లేదని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. బుధవారం వర్ధన్నపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధాకారులతో ఏర్పాటు చేసిన సమీక్షలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి పనుల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఎక్కడ ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. గ్రామాల అభివృద్ధి అంశంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలను ఆదర్శ మండలాలుగా తీర్చి దిద్దేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ క్షేత్రస్థాయిలో పటిష్టంగా ఉండడానికి ముఖ్య నాయకులు, కార్యకర్తలతో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, పార్టీ మండల అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ స్వామిరాయుడు, పీఏసీఎస్ చైర్మన్ కొడగాని రాజేష్‌ఖన్నా, ఆత్మ చైర్మన్ గుజ్జ గోపాల్ రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అనంతలక్ష్మి

నల్లబెల్లి : బాలికలు మానసికంగా ధైర్యంగా ఉండాలని మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ అనంతలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల గురుకుల విద్యాలయాన్ని జేడీ ఫౌండేషన్ కన్వీనర్ పింగిలి కవితతో కలిసి ఆమె బుధవారం సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి రోజు పౌష్టికాహారంతో పాటు యోగ చేయాలని సూచించారు. తల్లిదండ్రులు, గురువుల పట్ల విధేయత కలిగి ఉంటూ విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి సారించాలని సూచించారు. సైక్రియాట్రిస్ట్ శివప్రసాత్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని వాటి సాకారం కోసం పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీలకు గుణపాఠం చెప్పాలి



నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న రామానంద్ తదితరులు

నర్సంపేట : బీఆర్ఎస్, బీజేపీలకు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమాయత్తం కావాలని పీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ అధ్యక్షతన బుధవారం 3వ డివిజన్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ, రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ నిత్యావసర సరుకుల ధరలు పెంచి పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తూ ప్రజాపాలన కొనసాగిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తారని, ఇందుకు కార్యకర్తలు ప్రజా మద్దతును కూడగట్టాలన్నారు. కమిటీ బాధ్యులు నిత్యం ప్రజా సమక్షంలోనే ఉండి పార్టీ గెలుపునకు బాట వేయాలని పిలుపునిచ్చారు. అనంతరం 3వ డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, కాట ప్రభాకర్, ముత్తినేని వెంకన్న, ఓర్సు సాంబయ్య, కాంగ్రెస్ నాయకులు రవికుమార్, డిష్ బాబా, గౌరె నవీన్, మురళి, భీరం భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



సంగెం: పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



నల్లబెల్లి: పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ సునీత

సంగెం : రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎంపీపీ కళావతి, జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుంటూరుపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోతే రాజేశ్వరీ, ఉప సర్పంచ్ హరిబాబు, పీఆర్ ఏఈ రమేష్, పంచాయతీ కార్యదర్శి అనిత, పార్టీ మండల అధ్యక్షుడు సారంగపాణి, నాయకులు సురేష్, కమలాకర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎంపీపీ ఊడుగుల సునీత అన్నారు. మండలంలోని రేలకుంటలో పీఏసీఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్‌తో కలిసి బుధవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.40 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. త్వరలోనే రేలకుంట గ్రామానికి మరో రూ.90 లక్షలు నిధులు మంజూరుకి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిద్దురి రత్నాకర్‌రావు, ఎంపీటీసీ సుస్మిత, నాయకులు నాగంపెల్లి కిరణ్ కుమార్, కందకట్ల వెంకటేశ్వర్లు, గుగులోత్ సారయ్య, సిద్దురి తిరుపతిరావు, జూలురి అశోక్ పాల్గొన్నారు.

జెండాలు తొలగించాలి

నర్సంపేట : స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా గ్రామాల్లో ఆవిష్కరించిన జాతీయ జెండాలను పూర్తి స్థాయిలో తొలగించాలని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు గడిచిన సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించిన వజ్రోత్సవాల్లో భాగంగా గ్రామంలో ప్రతి ఇంటిపై జాతీయ పతాక ఆవిష్కరణలు ప్రభుత్వం ఏర్పాటు చేయించిందన్నారు. వాటిని తగు సమయంలో తొలగించకపోవడం వల్ల దుమ్ముపట్టి చినిగిపోయి కిందపడి అవమానకరంగా ఉన్నాయన్నారు. తక్షణమే కలెక్టర్, సంబంధిత అధికారులు జాతీయ పతాకాలను సేకరించే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.

రైతులకు ఉచిత విద్యుత్ అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

నర్సంపేట రూరల్ : రైతులకు 24గంటల పాటు ఉచిత విద్యుత్ అందించాలని, లేనిపక్షంలో ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించక తప్పదని బీజేపీ మండల అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ అన్నారు. నర్సంపేట మండలంలోని గురిజాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 24గంటలు వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్‌ను అందిస్తామని గతంలో చెప్పారని, ఈ ప్రభుత్వం సరిగ్గా పంట పొలాలకు విద్యుత్ ఇవ్వకుండా రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. రైతులు వేసే యాసంగి పంటలు మొత్తం కరెంట్ మీద ఆధారపడి ఉన్నారు. తక్షణమే ఉచితంగా కరెంట్ రైతులు అందించాలని లేదంటే బీజేపీ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దూపటి ఆనంద్, మండల ఉపాధ్యక్షుడు బాసాని సుదర్శన్, ప్రధాన కార్యదర్శి కట్కూరి దామోదర్‌రెడ్డి, ముత్తినేని వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నివాళులర్పిస్తున్న దొంతి మాధవరెడ్డి

నెక్కొండ : మండలంలోని గుండ్రపెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు పరకాల కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అలాగే వల్లెం ప్రవీణ్‌రెడ్డి తల్లి వెంకటమ్మ ప్రథమ వర్ధంతికి బుధవారం ఏఐసీసీ సభ్యుడు దొంతి మాధవరెడ్డి హాజరయ్యారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్‌రెడ్డి, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి, పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు తాటిపర్తి నాగేంద్రమ్మ, నాయకులు గై లక్ష్మణ్, పాల్వాయి శ్రీనివాస్, గోపాల్‌నాయక్, హరిప్రసాద్, ప్రశాంత్, శ్రీకాంత్, సాయికృష్ణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌పీఐ(ఏ)లో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న సాంబయ్య

నర్సంపేట : ప్రజా హక్కుల సాధనకు ప్రతీ ఒక్కరు ముందుకు రావాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర కార్యదర్శి జన్ను సాంబయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు పట్టణంలోని ఓ జూనియర్ కళాశాలలో బుధవారం ఎండి.సాధిక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో సొంత ఇళ్ల స్థలం లేక ప్రజలు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారన్నారు. అనంతరం వరంగల్ కాశిబుగ్గ 21వ డివిజన్ మహిళా సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు ఎలిగేటి స్వరూప, షేక్ ఫరీద, టీడీపీ సీనియర్ నాయకులు మాస్కుల హరినారాయణలు ఆర్‌పీఐ(ఏ)లో చేరారు. పార్టీలో చేరిన వారికి జన్ను సాంబయ్య కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

భూ సాధన కమిటీ ఏర్పాటు

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ నగరం కట్టమల్లన్న ఆలయ సమీపంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అంబేద్కర్(ఆర్‌పీఐ-ఏ) ఆధ్వర్యంలో 95 సర్వేనంబర్ ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న వారు బుధవారం భూసాధన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి జన్ను సాంబయ్య, జిల్లా అడ్‌హక్ కమిటీ అధ్యక్షులు ఎండి సాధిక్‌ల సమక్షంలో భూసాధన కమిటీ అధ్యక్షులుగా సూదమల్ల అశోక్, ఉపాధ్యక్షులుగా శివరాత్రి సంధ్య, గుండెబోయిన అనూష, ఎండి అల్లాఉద్దీన్, జిల్లా నాగరాజు ఎన్నికైనట్లు ప్రకటించారు.



వర్ధన్నపేట: మాట్లాడుతున్న తహసీల్దార్



వర్ధన్నపేట: విద్యార్థుల మానవహారం



చెన్నారావుపేటలో..

ఓటుహక్కు ఎంతో విలువైనది

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని వర్ధన్నపేట తహసీల్దార్ రవిచంద్రారెడ్డి అన్నారు. జిల్లా వ్యాప్తంగా బుధవారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీనియర్ సిటిజన్స్‌కు శాలువాలతో సన్మానించారు. విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఆయా తహసీల్దార్ కార్యాలయాల్లో ఓటర్లతో పాటు విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్



నెక్కొండ: ఓటర్లతో ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్ డీఎస్. వెంకన్న, పక్కన సీఐ తదితరులు



ఖానాపురం: ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్



రాయపర్తి: బీఎల్‌ఓను అభినందిస్తున్న బాధ్యులు



ఖానాపురంలో..



దుగ్గొండి: ఓటర్లను సన్మానిస్తున్న తహసీల్దార్



పర్వతగిరి: ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



గీసుకొండ: తహసీల్దార్ కార్యాలయంలో..

'సొంత భవనాలు లేకపోవడం సిగ్గుచేటు'

నర్సంపేట : కళాశాల హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించకపోవడం సిగ్గుచేటని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ అన్నారు. పట్టణంలోని సంఘ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు శివరాత్రి అనిల్ అధ్యక్షతన బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ ధనిక రాష్ట్రం అని చెప్పుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం కళాశాల హాస్టళ్ల నిర్మాణాన్ని విస్మరించిందన్నారు. అద్దె గదుల్లో నడుస్తున్న హాస్టళ్లలో ఒక్కో గదిలో కనీసం 20 మంది విద్యార్థులు ఉండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన కలెక్టరేట్లు, కొత్త సచివాలయం ఎలా నిర్మిస్తుందో.. అదే సంకల్పంతో ఇప్పటికైనా కళ్లు తెరిచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కళాశాల విద్యార్థులకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యుడు ప్రశాంత్, నాయకులు యాదగిరి, గణేష్, తిరుపతి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.